లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం
తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్ల, ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:1 ఆదివారం 1-3-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా









**- సుపరిపాలన- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం**
**- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు**
**- మూడేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి**
**- గత పాలనలో ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం**
**- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు**

**విజయనగరం, ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడబిడ్డలు సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వైకల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువుగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చువుతుంది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**లక్షలో 18 మంది క్యాన్సర్ బారిన**

ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 907090 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు, యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజారోగ్యానికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యత**

రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తృతంగా జరిపిస్తున్నాం. ఇప్పటివరకు 1.72 కోట్ల మందికి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, 90.39 లక్షల మంది మహిళలకు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. నోటి క్యాన్సర్‌కు సంబంధించి 5,07,590 మందిని, బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి 2,50,897 మంది, సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించి 3,40,154 మందిని రిఫర్ చేశాం. కర్నూలులో రూ. 50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. గత బడ్జెట్ కంటే 4 శాతం పెంచి ఈ బడ్జెట్ లో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19305 కోట్లు కేటాయించాం. రాష్ట్ర బడ్జెట్ లో ఇది 6 శాతంగా ఉండటం ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతకు నిదర్శనం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేలా ఈ పాలసీ రూపకల్పన జరిగింది. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం. త్వరలో వైద్య సలహాల కోసం ఏఐ డాక్టర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నాం. క్రిమిసంహారక మందులతో పండించిన ఆహారం తీసుకుని క్యాన్సర్ బారిన పడుతున్నాం. అలాగే ప్రతి ఒక్కరూ మితాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తీర్చిదిద్దాలనే ది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



**పింఛనుతో పేదల జీవితాల్లో వెలుగులు**

20 నెలలుగా ఒకటో తేదీన నేను స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 62,76,322 మందికి పింఛన్లు ఇస్తుండగా, నెలకు రూ.2,726 కోట్ల మేర ఖర్చు చేస్తున్నాం. ఏడాదికి ఈ పథకం కోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే నిలిపి వేసేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక పేదలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో మూడు నెలలదీ కలిపి ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళితే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పరిస్థితి అధ్వానంగా ఉంది. కనీసం నవ్వడానికి వీలు లేదు. ఇళ్లలో ఎవరూ సురక్షితంగా ఉండలేకపోయారు. రౌడీయిజం పరాకాష్టకు చేరింది. నాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. అయినా నేను కుంగిపోలేదు. ప్రజల కోసమే పనిచేస్తున్నాను. మిత్రుడు పవన్ కల్యాణ్ రాష్ట్రం కోసం అండగా నిలబడ్డారు. వెంటిలేటర్ పై ఉన్న మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ఆక్సిజన్ అందిస్తోంది. ప్రజలు ఎన్డీఏను గెలిపించడంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

**సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం**

ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఆడబిడ్డల కోసం కోసం స్త్రీ శక్తి తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ 47 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారంటే అదీ ఆడబిడ్డల సంక్షేమంపై మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతల్లో రూ.6,310 కోట్లు ఇచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు. విద్యపై అసలు దృష్టే పెట్టలేదు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో చిన్న పిల్లల సంఖ్య తగ్గుతోంది. జనాభానే మన దేశ సంపద. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వచ్చాయి. భోగాపురం ఎయిర్ పోర్టులు రాకతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి జరిగి ఉపాధి పెరుగుతుంది. విజయనగరం జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ త్వరలోనే ప్రారంభమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీర్చాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకే పీ4 విధానం తీసుకొచ్చాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత ప్రభుత్వంలో భూములు రికార్డులు తారుమారు చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏ కింద పెట్టేశారు. డిసెంబర్ లోగా అన్ని భూములు సర్వే చేస్తాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**దేవుడికి ద్రోహం చేశారు**

గత పాలకులు తిరుమల వేంకటేశ్వర స్వామికే అపచారం తలపెట్టారు. స్వామి ప్రతిష్టను దెబ్బతీయాలని చూశారు. కెమికల్స్ తో లడ్డూ తయారు చేసి స్వామికి నైవేద్యంగా పెట్టారు. ప్రజలకే కాదు దేవుడికి కూడా ద్రోహం చేయాలని చూశారు. అలాంటి వారు రాజకీయాల్లో ఉంటే సమస్యలు వస్తాయి. దేవుడికి కూడా ద్రోహం చేసే వారికి వదిలిపెట్టకూడదు. నేను ఆ దేవుణ్ణి బజారులోకి లాగాలనుకోలేదు. కానీ జరిగిన తప్పులను ప్రజలకు వివరించాను. చేసిన తప్పును ఇతరులపై నెట్టే ప్రయత్నం చేశారు. గత ఐదేళ్లలో లడ్డూ నాణ్యత ఎలా ఉందో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలా ఉందో ప్రజలు గమనించాలి. వైసీపీ వాళ్లు అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చించేందుకు రారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామంటున్నారు. అడ్డదారులు, బెదిరింపులు, దౌర్జన్యాలతో రాజకీయాలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని గంజాయికి నిలయంగా మార్చేశారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరిస్తామని సీఎం వెల్లడించారు.


## విద్యార్థులకు ఉచితంగా 8 వేల సైకిళ్ల పంపిణీ పూర్తి

**- పాఠశాల విద్యకు దూరం కాకూడదనే విద్యార్థులకు సైకిళు**
**- మార్చి నెలాఖరుకు మరో 3 వేల సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తాం**
**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అద్దంకి:(లక్ష్యం న్యూస్)** అద్దంకి నియోజవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8 వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దూరాభారం, వ్యయప్రయాసల వలన ఎవరూ పాఠశాల చదువులకు దూరం కాకూడదనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులందరికీ సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సంతమాగులూరు మండలంలోని ఏల్చూరులో శనివారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఏల్చూరు ఉన్నత పాఠశాలలో 454 మంది విద్యార్థులకు ఆయన సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., దాతల సహాయంతో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో ఉన్న సమయంలో కొందరు 8, 9 తరగతుల విద్యార్థులు రెండు, మూడు కిలోమీటర్ల దూరం నుంచి స్కూళ్లకు నడిచి రావడం గమనించానన్నారు. ముందుగా 8, 9 తరగతులు వారికి మాత్రమే సైకిళ్లు అందించాలని అనుకున్నా, ఆ తరువాత కొందరు చిన్నారులు అడగటంతో 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు. పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ చదివే పేద విద్యార్థులకు కూడా దాతల సహాయంతో సైకిళ్లను పంపిణీ చేశామని చెప్పారు. అద్దంకి నియోజకవర్గంలో మరో 3 వేలు సైకిళ్లు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించాల్సి ఉందని తెలిపారు. వాటిని కూడా మార్చి నెలాఖరు, విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి పంపిణీ చేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు.

నాణ్యమైన విద్యతోనే అభివృద్ధి....

నాణ్యమైన పాఠశాల విద్యతోనే భావి తరాలు అభివృద్ధి చెందుతాయన్న సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ప్రైవేటు స్కూల్స్, కార్పొరేట్ విద్యకు ధీటుగా మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా చదువుల్లో రాజకీయాలు ఉండకూడదనే పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులకు బ్యాగ్ లు, పుస్తకాలు, యూనిఫాంలు నాణ్యమైనవి అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా మెగా డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని ఆయన స్పష్టం చేశారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కూడా మంచిగా చదివి తల్లిదండ్రులతో పాటు పాఠశాలలకు గొప్ప పేరు తీసుకు రావాలని ఆయన సూచించారు. ఒక్కొక్క సైకిల్ రూ.6 వేల వ్యయంతో విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఏల్చూరు



పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో తోడ్పాటు అందించిన సీల్ వెల్ కంపెనీ అధినేత సుబ్బారావును మంత్రి గొట్టిపాటి అభినందించారు. ముందుగా ఏల్చూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజబాబు తో కలసి మంత్రి గొట్టిపాటి, లబ్ధిదారులకు పింఛను అందించారు. అనంతరం ఏల్చూరులో మంత్రి గొట్టిపాటి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటిని అధికారులకు అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ తరువాత సింగరకొండపాలెంలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కొనియాడారు. ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేటికీ మార్గదర్శకాలు అన్నారు.

## ఘటన చాలా బాధాకరం..



**వేట్లపాలెం(లక్ష్యం న్యూస్)**

కాకినాడ జిల్లా, వేట్లపాలెం బాణసంచా ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. సామర్లకోట ప్రభుత్వాసుపత్రి వద్ద మృతుల కుటుంబాలను సీఎం చంద్రబాబు ఓదార్చారు. ఘటన చాలా బాధాకరమని, అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు

## వేట్లపాలెం ఘటనపై మంత్రి డిఎస్ బీవీ స్వామి తీవ్ర దిగ్భ్రాంతి

**అమరావతి, ఫిబ్రవరి 28 : (లక్ష్యం న్యూస్)**

కాకినాడజిల్లా వేట్లపాలెం పేలుడు ఘటన పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ....పేలుడు ఘటనలో 21మంది చనిపోవడం అత్యంత దురదృష్టకరం. బాణసంచా తయారీ కేంద్రంలో ఊహించని పేలుడు చోటుచేసుకోవడం, ఆ పేలుడు ధాటికి మృతదేహాలు, శరీర భాగాలు ఎగిరిపడ్డాయన్న విషయం మనసును తీవ్రంగా కలిచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోంది. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# కౌన్సిలర్ స్వంత నిధులతో బోరుకు మరమ్మత్తులు...



జిన్నారం ఫిబ్రవరి 28 ( లక్ష్యం ప్రతినిధి )
జిన్నారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు నడింబస్తిలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డితో కలిసి కౌన్సిలర్ స్వప్న రాజేందర్ రెడ్డి తన స్వంత నిధులతో బోరు పనులు చేయించారు. గత రెండు సంవత్సరాలుగా బోరు ఉన్నా బాగు చేయించాక బస్తీలో నీటి ఎద్దడి ఉండేది. కాలని వాసులు సమస్యను కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ స్వప్నరాజేందర్ రెడ్డి తన స్వంత నిధులతో మరమ్మతులు చేయించి నీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు.సమస్యను పరిష్కారం చేయడంతో నడింబస్తి వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వంత నిధులను వెచ్చించిన కౌన్సిలర్ కి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఆనంద్, గాండ్ల శ్రీనివాస్,మర్రి నర్సింహారెడ్డి, విక్కీ,బాలుచారి తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ఎస్సై దశరథ్ పదవి విరమణ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంద్రసేన



**బొల్లారం ఫిబ్రవరి 28 ( లక్ష్యం ప్రతినిధి).**
ఐడి బొల్లారం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ దశరథ్ సార్ పదవి విరమణ సందర్భంగా సీఐ రవీందర్ రెడ్డి సార్ ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన 15వ వార్డు కౌన్సిలర్ సంధ్య గారి ఇంద్రసేన

## చిత్రకళలో ఇషాంత్ కు జాతీయ పురస్కారం





**కొండేపి ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:**
డ్రీమ్స్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ ఫెస్ట్ శనివారం విజయవాడ తుమ్మలంపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రదర్శనలో సింగరాయకొండ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అవార్డులను కైవసం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి బాల చిత్రకారుల ఆర్ట్ ఫెస్ట్ ను విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండకు చెందిన శ్రీ విద్యానికేతన్ విద్యార్థులకు బంగారు, వెండి పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా ఇదే స్కూలుకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి చుండూరి ఇశాంత్ కుమార్ కు ఆల్ ఇండియా బాల చిత్రకళ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు టీజే జనార్దన్ ఇషాంత్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ తెలుగు మరియు సాంస్కృతిక చైర్మన్ ఆర్.డి విల్సన్, ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి, నగరంలోని ప్రముఖులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరములుగా డ్రీమ్స్ ఆర్ట్ అకాడమీ ని నిర్వహిస్తూ ఎందరో విద్యార్థుల కళలను ప్రదర్శించేందుకు సంస్థ వేదికగా నిలచిందని డ్రీమ్స్ ఆర్ట్ అకాడమీ అధినేత రమేష్ వెల్లడించారు. అలాగే విద్యానికేతన్ కు బెస్ట్ స్కూల్ అవార్డును అందుకోవడం అభినందనీయమన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ





**జి కొండూరు, ఫిబ్రవరి: 28( లక్ష్యం ప్రతినిధి )**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ఒకరోజు ముందుగానే నేడే ఫిబ్రవరి 28 పంపిణీ చేస్తుంది,మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు జి.కొండూరు మండల కేంద్రంలో కొత్తూరు గ్రామం లో నేడు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , జి.కొండూరు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి) బాధినేని సీతారామరాజు యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి , పటాపంచల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఏ. కొండూరు మండలం, పాత కొండూరు గ్రామంలో పాలకొల్లు గోపాలకృష్ణ గారికి 62,394/- రూపాయలు విలువ గల CMRF చెక్కును లబ్ధిదారునికి వారి ఇంటి వద్ద అందజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

ఏ కొండూరు, ఫిబ్రవరి: 28 (లక్ష్యం ప్రతినిధి )
అనంతరం గ్రామంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు ఆపరేషన్లు జరిగిన అనంతరం ఇంటి వద్ద ట్రీట్మెంట్ తీసుకుంటున్న చేకూరి సాంబశివరావు గారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన గౌరవ శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్ల డేవిడ్ రాజు , కనకదుర్గ టెంపుల్ డైరెక్టర్ తరిగొప్పుల హుస్సేన్ సాదం నరసింహారావు యాదవ్ , సర్పంచ్ వెంపాటి రజనీ నరసింహారావు , గడ్డి కృష్ణారెడ్డి మేకల జాన్ , జంగా కిషోర్ వెంపాటి మంగరావు భూక్య రాంబాబు ఇర్ల బాజీ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.





# పలుచోట్ల పెన్షన్ పంపిణీ చేసిన... లంక లితీష్...







మైలవరం,ఫిబ్రవరి: 28( లక్ష్యం ప్రతినిధి )
ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లో సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ శనివారం తెల్లవారుజాము నుండే పెన్షన్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా పెన్షన్ దారులు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి సెలవు దినాలలో ఒకరోజు ముందుగానే పెన్షన్ అందించడం పట్ల పెన్షన్దారులమైన మేము చాలా ఆనందంగా ఉన్నామని,ఈ విధంగా పెన్షన్ పంపిణీ చేసే విధానం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేశారు....ఈ కార్యక్రమంలో మైలవరం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగండ్ల ప్రసాద్, మండల పార్టీ సెక్రటరీ దూరు బాలకృష్ణ, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ షహీనా బేగం, బీసీ నాయకులు బుడిపూటి వెంకటరావు,అట్ల తిరుపతిరావు,కోసూరు అంజి, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, షేక్ సుభాని, షేక్ కరీముల్లా, దాదర్,భాష, వార్డ్ మెంబర్ దుర్గారావు,వాడపల్లి ప్రసాద్, కొండపల్లి రామకృష్ణ,తెలుగుయువత,పాల్గున్నారు...

## స్వచ్ఛ రథాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని











**జి కొండూరు,ఫిబ్రవరి: 28( లక్ష్యం ప్రతినిధి )**
రాష్ట్రంలో చెత్త నిర్మూలించే లక్ష్యంగా చెత్తను సేకరించి ప్రజలకు నిత్యావసర వస్తువులను ఇచ్చే స్వచ్ఛ రథాన్ని మండల కేంద్రమైన జి.కొండూరులో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ప్రారంభించారు, అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం చెత్త మీద ప్రజలకు పన్ను వేసి చెత్తను రాష్ట్రంలోనే వదిలేసి పోయింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో చెత్త లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేపట్టింది, చెత్త నుంచి సంపద సృష్టించే చర్యలు చేపట్టింది అంతేకాకుండా ప్రజలు చెత్త, అవసరం లేని ఇతర వస్తువులను ఇచ్చి వారికి ఇంటిలో రోజువారీ అవసరమైన నిత్యావసర వస్తువులను తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది, దీనికి ఒక వాహనం ప్రతి మండలంలో అందుబాటులో ఉంచారు, అదే స్వచ్ఛ రథమని తెలిపారు, ఈ స్వచ్ఛ రథానికి డైరెక్టర్ ఇందిర వారి ఇంటిలో ఉన్న ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను ఇచ్చి ఇంట్లోకి అవసరమైన వస్తువులను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు వీూజ నూతక్కి అపర్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు , లంక నాగేశ్వరావు , ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి పజ్జూరు వెంకయ్య , నూతక్కి రాజా ,కందుల విశ్వకుమార్ , తదితరులు పాల్గొన్నారు.



## మైలవరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.14 కోట్లు మంజూరు.

### ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ఫిబ్రవరి :28( లక్ష్యం ప్రతినిధి):మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.14 కోట్ల ఆర్థికసాయాన్ని సీఎంఆర్ఎఫ్ నుంచి పేదలకు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన నలుగురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి తాజాగా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మొత్తం రూ.15.85 లక్షలు మంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లబ్ధిదారుల తరపున సీఎం చంద్రబాబు గారికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, రెడ్డిగూడెం జూఖుఎం ఉయ్యూరు సుబ్బారెడ్డి.తదితరులు పాల్గొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 1-3-2026

# మైలవరం నియోజకవర్గంలో 41,954 మందికి రూ.18.07 కోట్ల పింఛన్లు.

## - మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .

### - ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేత.

**ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి: 28( లక్ష్యం ప్రతినిధి )**

ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 41,954 మందికి రూ.18.07 కోట్ల పింఛన్ల సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కూటమి నేతలు శనివారం లబ్ధిదారులకు అందజేశారు.

రెడ్డిగూడెం మండలంలో 7,125 మందికి రూ.3,03,84,000లు,
మైలవరం మండలంలోని 9471 మందికి రూ.4,07,96,000లు,
విజయవాడ రూరల్ మండలంలోని 6,957 మందికి రూ.3,02,93,500లు,
జి.కొండూరు మండలంలోని 8,472 మందికి రూ.3,61,65,000లు,
ఇబ్రహీంపట్నం మండలంలోని 4,719 మందికి





రూ.2,02,16,500లు,
కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,210 మందికి రూ.2,28,52,000లు మంజూరయ్యాయి.

మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 51 మందికి స్పౌజ్ కేటగిరి కింద మార్చి నెలకు నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిధిలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ

**- 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావటం వల్ల మండలంలో ఒక రోజు ముందే వితంతువులకు పెన్షన్ల పంపిణ**

**కొల్లిపర ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)**

మండలంలో పింఛన్లపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మార్చిలో 8,977 స్పౌజ్ పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. మార్చి 1న ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28నే పెన్షన్లు ఇవ్వనున్నట్లు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా 62.76 లక్షల మందికి రూపాయలు 2,725 కోట్లను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వృద్ధులు, వితంతువులకు రూపాయలు 4వేలు, దివ్యంగులకు రూపాయలు 6వేలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూపాయలు 10వేలు, మంచానికే పరిమితమైన వారికి రూపాయలు 15వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ విధంగా ఇస్తున్న వితంతువు పెన్షన్లును ఒక రోజు ముందుగానేమండలంలో వల్లభాపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పెన్షన్ల కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగ సాంబ రెడ్డి గారు పాల్గొని వతంతువులకు, అవ్వ, తాతలకు, అంగవైకల్యులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్నటువంటి పెన్షన్ సొమ్మును ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బందితో కలిసి అందిస్తున్నారు. ఐతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశలమేరకు ఒకరోజు (28.02.2026) ముందే, 1వ తేదీ ఆదివారం సెలవు కనుక నిన్నే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంద్రా స్వామి రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు శ్రీరామున్ రెడ్డి, ఆరిగా పూర్ణచంద్రారెడ్డి, కొమ్మారెడ్డి గోపిరెడ్డి, కొండ కృష్ణారెడ్డి, వల్లభాపురం కిషోర్, వల్లభాపురం జయరావు , దున్న అరుణ రావు, రొయ్యూరు రాంబాబు, చదలవాడ నాని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొల్లిపర

అదేవిధంగా కొల్లిపర గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ రఫీ, వి బసవేశ్వర రావు, కేసన పోతురాజు, ఆరిమండ్ల మల్లేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొల్లిపర ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు ఎక్స్ ఎంపీటీసీ సంసోను నక్కతూములూరు గ్రామం లో పెన్షన్ కార్యక్రమం లో పాలుగున్న కొల్లిపర మండలయువత కోప్పురాజు శ్రీనివాసరావు తూములూరు శివారు క్రిస్టియన్ పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లిపర మండలం ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాల్మన్ రాజుఈరోజు జరుగుతున్న



పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకున్న తెనాలి నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ పటాన్ అల్లా భక్ష గారు ఈ రోజు (28.02.26) న ఉదయం చెముడుపాడు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గల్లే రవికుమార్ పాల్గొనడం జరిగింది. అత్తోట 1 వ తేదీన ఇవ్వవలసిన పింఛన్లను గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే అనగా 28-02-2026 వ తేదీన ఆదివారం సెలవు కనుక అత్తోట గ్రామ ప్రజలకు పెన్షన్లను అందజేస్తున్న అత్తోట తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి నరసయ్య , కార్యదర్శి శ్రీ సనకా పెద్ద వీరాస్వామి , శనివారపు వెంకటేశ్వరరావు, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. యాదవపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు స్థానిక నాయకు లు అత్తోట గ్రామ అధ్యక్షులు దాసరి నరసయ్య, ఎంపీటీసీ బొల్లి మంత బాబు తో కలసి అందించడం జరిగినది. కూటమి ప్రభుత్వం పెంచినటువంటి పెన్షన్ నగదును ప్రతి నెల ఒకటో తారీకు 90% ప్రజలకు అందించడం జరుగుతుంది. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రతినెల 1వ తేదీ ఇవ్వవలసిన పెన్షన్లను 1వ తేదీ ఆదివారం సెలవు కనుక ఒక్క రోజు ముందే ప్రజలు అందరికీ పెన్షన్ నగదును ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం ముందు ఉందని, అలాగే ఈరోజు పంపిణీ చేయగా మిగిలిన పెన్షన్లలను మార్చి 2వ తేదీ సోమవారం అందించనున్నారు

# నేడే 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ

**1వ తేదీ ఆదివారం సెలవు దినం కావటం వల్ల మండలంలో ఒక రోజు ముందే వితంతువులకు పెన్షన్ల పంపిణ**

కొల్లిపర ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)

మండలంలో పింఛన్లపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మార్చిలో 8,977 స్పౌజ్ పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. మార్చి 1న ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28నే పెన్షన్లు ఇవ్వనున్నట్లు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా 62.76 లక్షల మందికి రూపాయలు 2,725 కోట్లను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వృద్ధులు, వితంతువులకు రూపాయలు 4వేలు, దివ్యంగులకు రూపాయలు 6వేలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూపాయలు 10వేలు, మంచానికే పరిమితమైన వారికి రూపాయలు 15వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ విధంగా ఇస్తున్న వితంతువు పెన్షన్లును ఒక రోజు ముందుగానేండలంలో వల్లభాపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పెన్షన్ల కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగ సాంబ రెడ్డి గారు పాల్గొని వతంతువులకు, అవ్వ, తాతలకు, అంగవైకల్యులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్నటువంటి పెన్షన్ సొమ్మును ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బందితో కలిసి అందిస్తున్నారు. ఐతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశలమేరకు ఒకరోజు (28.02.2026) ముందే, 1వ తేదీ ఆదివారం సెలవు కనుక నిన్నే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంద్రా స్వామి రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టు శ్రీరామున్ రెడ్డి, ఆరిగా పూర్ణచంద్రారెడ్డి, కొమ్మారెడ్డి గోపిరెడ్డి, కొండ కృష్ణారెడ్డి, వల్లభాపురం కిషోర్, వల్లభాపురం



జయరావు , దున్న అరుణ రావు, రొయ్యూరు రాంబాబు, చదలవాడ నాని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
కార్యక్రమంలో కొల్లిపర కూటమి ప్రభుత్వం పెంచినటువంటి పెన్షన్ నగదును ప్రతి నెల ఒకటో తారీకు 90% ప్రజలకు అందించడం జరుగుతుంది. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రతినెల 1వ తేదీ ఇవ్వవలసిన పెన్షన్లను 1వ తేదీ ఆదివారం సెలవు కనుక ఒక్క రోజు ముందే ప్రజలు అందరికీ పెన్షన్ నగదును ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం ముందు ఉందని, అలాగే ఈరోజు పంపిణీ చేయగా మిగిలిన పెన్షన్లలను మార్చి 2వ తేదీ సోమవారం అందించనున్నారు అని చెప్పటానికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎంతో గర్వపడుతున్నారు.



## నేడు రాష్ట్రవ్యాప్తంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

కారంపూడి, ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల ఒకరోజు ముందుగానే నేడే ఫిబ్రవరి 28 పంపిణీ చేస్తుంది,మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిలి ఆదేశాల మేరకు కారంపూడి లోని తోట బజార్ నేడు ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, తోట నరసింహారావు, పలిశెట్టి కొండ, పలిశెట్టి శ్రీను ,పలిశెట్టి రాఘువ, ,తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఒక్కరోజు ముందుగానే అందజేత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మార్చి 1వ తేదీన ఆదివారం కావడంతో ది.28.02.2026 ఒకరోజు ముందుగానే పెన్షన్లను అందజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు



**జి కొండూరు,ఫిబ్రవరి :28( లక్ష్యం ప్రతినిధి )**

గౌరవనీయులు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో , అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేయడం జరిగినది, ఒక్కరోజు ముందుగానే పెన్షన్లను అందజేయడంతో లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు

ఈ కార్యక్రమంలో జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పజ్జూరు విజయ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, బాదినేని సీతారామరాజు ఉయ్యూరు చంద్రశేఖర్ సిపిఎం పార్టీ నాయకులు పంది సాంబశివరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ డి నాంచారయ్య కి

## ఉత్కృష్ట సేవా పతకం






కొల్లిపర ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)

కొల్లిపర పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ డి నాంచారయ్య ,2025 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే లిఉత్కృష్ట సేవాలి పథకానికి ఎంపికైనందుకుగాను ఈరోజు కొల్లిపర పోలీస్ స్టేషన్ ఎస్ఐ యన్.సి ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది కలిసి సన్మానించడమైనది.ఉత్కృష్ట సేవా పతకం (Utkrisht Seva Padak) అనేది భారత హోం మంత్రిత్వ శాఖ ద్వారా పోలీస్, అగ్నిమాపక, జైలు మరియు హోంగార్డుల వంటి విధుల్లో అసాధారణమైన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అందించే ప్రతిష్టాత్మక అవార్డు. ఇది సాధారణంగా సుదీర్ఘకాలం (15 ఏళ్లు) సేవలను గుర్తించి, నిబద్ధత మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహూకరిస్తారు. అర్హత: 15 సంవత్సరాల సేవను పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డులు. ఉద్దేశ్యం: విధి నిర్వహణలో నిబద్ధత, అసాధారణ ప్రతిభ మరియు విశిష్ట సేవలను గుర్తించడం.అవార్డు: ఈ పతకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎస్ సి ప్రసాద్, మిగిలిన స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాసిని మల్టీ స్పెషలిటి కంటీ హాస్పటల్ వారి చే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

కొల్లిపర ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్) :మండలంలోని అత్తోట గ్రామంలో గౌరవ నియులు మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (మీాజ) స్ఫూర్తి తో కొల్లిపర మండలం అత్తోట గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తేది మార్చి 1 అనగా ఆదివారము ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అత్తోట లో గ్రా హై స్కూల్ వద్ద హాసిని మల్టీ స్పెషలిటి కంటీ హాస్పటల్ వారి చే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడును.అన్ని రకలా కంటి సమస్యలకు ఉచితముగా జపాన్ కంప్యూటర్ పై పరీక్షించి ఉచితముగా మందుల ఇస్తారు మసక ,తలనొప్పి ,చత్వారము ,ఉన్నవారికి కళ్లజోళ్లు ఇస్తారు. NTR వైద్య సేవ ( ఆరోగ్యశ్రీ ) ద్వారా శుక్లం, పొర ఆపరేషన్లు అమెరికా మెషిన్ పై ఉచితముగా చెస్తారు. ఈ సద అవకాశం అత్తోట మరియు పరిసర గ్రామ ప్రజల వినియోగించుకొగలరు అని మనవి.


# సర్పంచి మృతి - మాదాసి సంతాపం



(సింగరాయకొండ) కొండేపి ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:

ఊళ్ళ పాలెం గ్రామ సర్పంచ్ పాకనాటి అనసూయమ్మ మృతికి డాక్టర్ మాదాసి వెంకయ్య సంతాపం తెలిపారు.వివరాల్లోకి వెళితే సింగరాయకొండ మండలం, ఊళ్ళ పాలెం గ్రామ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు పాకనాటి సుబ్బారెడ్డి తల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పాకనాటి అనసూయమ్మ అనారోగ్యంతో ఒంగోలులో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారంసింగరాయకొండపకీరు పాలెంలోని వారి స్వగృహంలో అనసూయమ్మ పార్థివ దేహానికి మాదాసి వెంకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అనసూయమ్మకునివాళు లర్పించారు.

# తెనాలి మున్సిపల్ కౌన్సిల్ లో ఆయేషా మీరా కు సంతాపం







## - నిరాశ ,నిట్టూర్పులు ఆవేదనలతో కౌన్సిలర్లు అధికారులకు సూటి ప్రశ్నలు

తెనాలి ఫిబ్రవరి 28 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం చైర్పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముందు ఆయేషా మీరా కు సంతాపం సూచికంగా కొన్ని నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు నిరాశ, నిట్టూర్పులు, ఆవేదనలతో అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతినెల మున్సిపల్ సిబ్బంది 500 మంది కోటి 55 లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని, తెనాలి పట్టణ ప్రజానీకానికి జవాబుదారీ తనం చూపించలేక పోతున్నారని, నిలదీశారు. వైస్ చైర్పర్సన్ అత్తోట నాగవేణి మాట్లాడుతూ 39 ,40 ఎస్సీ రిజర్వుడ్ వార్డుల కింద ఉన్నాయని, ఈ వార్డుల్లో తాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యామని, కనీసం కాలువలు కూడా నిర్మించుకోలేకపోయామని, ఇందుకు అధికారుల తీరు అద్దం పడుతుందని కంటనీరు పెట్టుకున్నారు. గుత్తేదారులు పనులు చేయకుండా, ఉన్నప్పటికీ అధికారులు వారిపై చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందారని, మండిపడ్డారు. ఎజెండాలోని అంశాలను ఆమోదించినట్లు చైర్పర్సన్ రాధిక ప్రకటించారు. చివరి సమావేశం త్వరలో ఏర్పాటు చేస్తామని, ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో చంద్రబాబుకు సాటి మరొకరు లేరు.

**- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి**

**- మధ్యాహ్నం 12 లోపే రాష్ట్రంలో నూటికి నూరుశాతం పింఛన్ల పంపిణీ.**

**- 66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరే.**

**- ప్రజలు కూడా తమకు నష్టంచేసే ప్రభుత్వాన్ని వద్దనుకుంటున్నారు.**

**- పెట్టుబడుల రాక రాష్ట్ర ఆదాయ వృద్ధి సంపద పేదలకు పంచాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయం.**

**- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ప్రత్తిపాటి.**

**- పలువార్డులు, గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించిన మాజీమంత్రి.**



**చిలకలూరిపేట,ఫిబ్రవరి - 28 (లక్ష్యం న్యూస్)**

అభివృద్ధి, సంక్షేమమే తన రెండుకళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రప్రగతి, ప్రజల సంతోషం కోసం శ్రమిస్తున్నారని, మరే ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అందచేయడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలుత చిలకలూరిపేట పట్టణంలోని 6, 7 వార్డుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాయకులతో కలిసి పింఛన్లు అందచేసిన ప్రత్తిపాటి, కట్టుబడివారిపాలెం, సాతులూరు గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**సుపరిపాలన ప్రజా సంక్షేమం పెట్టుబడుల ఆకర్షణతో రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం**

సెలవుని దృష్టిలో పెట్టుకొని ముందురోజు పేదలకు పింఛన్లు పంపిణీ చేయాలన్న ఆలోచన చంద్రబాబుదేనని, మధ్యాహ్నం 12 లోపే నూటికి నూరుశాతం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని ప్రత్తిపాటి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో 66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరేనన్నారు. జగన్ రాష్ట్రంపై అప్పులభారం వేసినా.. ప్రతికుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన నడవడానికి, ప్రజలకు సకాలంలో సంక్షేమం.. అభివృద్ధికి అవసరమైన పెట్టుబడల సాధనలో చంద్రబాబుకు సాటి మరెవరూ లేరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు నష్టం చేసే, తమను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం వద్దని బలంగా కోరుకుంటున్నారన్నారు. ప్రజల అభిమానంతో లక్షలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం తప్పకుండా నెరవేరుతుందన్నారు. పెట్టుబడులు రావాలి.రాష్ట్ర ఆదాయం పెరగాలి.అది పేదలకు అందించాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.కార్యక్రమంలో చైర్మన్ వడ్రాణం హరిబాబు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గోల్డ్ శ్రీను, బేరింగ్ మౌలాలి, చెమిటిగంటి పార్వతీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్ర ,సాంకేతిక రంగాలలో జ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదం చేస్తాయి

**మైలవరం,ఫిబ్రవరి: 28 (లక్ష్యం ప్రతినిధి)**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కుని 28-02-2026(శనివారం)న లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జాతీయ సేవా పథకం మరియు ×జుజు స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్ర ,సాంకేతిక రంగాలలో జ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదం చేస్తాయని అలాగే విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవడం ద్వారా విజ్ఞానదాయక సమాజం ఏర్పడుతుందని ఆ దిశగా ఉపాధ్యాయులు తమ భోదన పద్ధతులలో అటువంటి విలువలకు ప్రాధాన్యత ను ఇవ్వాలని మరియు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన ధరణి , తార్కిక దృష్టి ఏర్పడటానికి వైద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ హైస్కూల్ స్థాయి లో పిల్లలలో ఉన్న ప్రతిభ పాటవాలను వెలికి తీయడానికి , మేధాశక్తి ని పెంపొందిచుకోవడానికి అలాగే వారికి సైన్స్ యొక్క గొప్పతనాన్ని తెలియపరచడానికి ఈపోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ కాలం నుండి ఆధునిక కాలం వరకు అభివృద్ధి చెందింది అంటే దానికి సైన్స్ కారణమని , సైన్స్ కత్తి వంటిది అని దానికి రెండు వైపులా పదును ఉంటుందని తెలిపారు ఈ పోటీలు 10 అంశాలలో జరిగాయని ఈ పోటీలలో మైలవరం లోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అలాగే ప్రైవేట్ స్కూల్ లలో చదివే విద్యార్థిని విద్యార్థులు 47 టీమ్ లు పార్టిసిపేట్ చేసారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల జాతీయ సేవ పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ , ఇన్ ఛార్జ్ శ్రీ.ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి , డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ .ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు .



మొదటి బహుమతి APSWR S/Jr College ,Girls) కుంటముక్కల స్కూల్



రెండో బహుమతి శ్రీ చైతన్య టెక్నో స్కూల్



మూడో బహుమతి వివేకానందా స్కూల్



నాల్గవ బహుమతి జడ్.పి.హెచ్. స్కూల్ మొరుసుమిల్లి

**సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో విజేతలు వీరే :**

మొదటి బహుమతి APSWR S/Jr College ,Girls) కుంటముక్కల స్కూల్ విద్యార్థులకు 5000/- నగదు,సర్టిఫికెట్, రెండో బహుమతి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మైలవరం విద్యార్థులకు 3000/- నగదు, సర్టిఫికెట్, మూడో బహుమతి వివేకానందా స్కూల్ విద్యార్థులకు 2000/- నగదు, సర్టిఫికెట్ నాల్గోవ బహుమతి జడ్.పి.హెచ్. స్కూల్ మొరుసుమిల్లి విద్యార్థులకు 1000/- నగదుమరియు జూనియర్ కేటగిరీలో మొదటి మరియు రెండవ బహుమతులను ఎస్.ఎస్.కె స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్ లు అందచేశారు

# ఎన్టీఆర్ భరోసాతో పేదలకు ఆర్థిక భద్రత : ఎమ్మెల్యే జూలకంటి



లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

ఎన్టీఆర్ భరోసాతో పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని 28వ వార్డు వినాయకుని గుట్ట వద్ద నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ నగదును ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ పెంపు పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే పెంచిన పింఛన్లను పేదలకు అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొని, సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెరా దుర్గారావు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థి వికాసానికి సోపానాలు



**కొండేపి ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలో మీ బిడ్డలను చేర్పించడం ద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారంటూ పొందూరు గ్రామ ఉపాధ్యాయులు ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్నారు. వివరాల్లోకి వెళితేమీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి అంటూ టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ఉపాధ్యాయులు ప్రచార ర్యాలీ నిర్వహించారు. 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాల కొరకు జరిగిన ప్రచార కార్యక్రమంలొ భాగంగా గత మూడు రోజులుగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గ్రామంలో ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్నారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు, సహకారం గ్రామస్థులకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కొల్లూరి సుధాకర్, యం.పి.టి.సి. పమిడి నాగేశ్వరరావు, స్థానిక ఉపాధ్యాయుడు కాట్రగడ్డ చంద్రమౌళి, కప్పగంతు జయరామయ్య తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా స్థాయి పార్లమెంటు



**మైలవరం,ఫిబ్రవరి :28 (లక్ష్యం ప్రతినిధి)**

"వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026" కార్యక్రమాన్ని మార్చి 4 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు తెలిపారు ఈ కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా శివ హరి ప్రసాద్ మరియు,ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము పాల్గొన్నారు.

ఈ యూత్ పార్లమెంట్--2026లో 18 నుంచి 25 సంవత్సరాలు వయస్సు కలిగిన యువత పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తప్పనిసరిగా ముందుగా తమ పేర్లను మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు.మార్చి 3 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మైలవరం లో జరిగే కార్యక్రమంలో, రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమాక్రసీ" అంశంపై మూడు నిమిషాలు ప్రసంగించాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా నుంచి ప్రతిభ కనబరిచిన 5 మంది ని యువతను రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వారు మాత్రమే జిల్లా పార్లమెంటు కు నమోదు కావాలని రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించాల్సిన నెంబర్లు 9966357021, 8328461854.

# మచిలీపట్నంలో మరో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూలు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్

శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గన్నవరం విమానాశ్రయంలోనీ సమావేశ మందిరంలో క్రీడల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా కొత్తగా మచిలీపట్నం నగరంలోని గో సంఘం టిడ్ కో గృహాల సమీపంలో నూతనంగా 17 కోట్ల రూపాయల వ్యయంతో బహుళ ప్రయోజనాల ఇండోర్ స్టేడియం, 9:30 కోట్ల రూపాయల వ్యయంతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. , వాటిని నిర్మించేందుకు అవసరమైన తాజా ప్రతిపాదనలతో కూడిన ప్రాజెక్టు నివేదిక రూపొందించి వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర శాప్ ఏడి వేణు , క్రీడల అధికారి సురేంద్రబాబు, కన్సల్టెంట్ మోహన్, ఆర్ అండ్ బి డి ఈఈ సంగీత, ఏపీఎంఐడిసి డి ఈ ప్రవీణ్, టెక్నికల్ అసిస్టెంట్ చల్లా రాము తదితర అధికారులు పాల్గొన్నారు.


# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గోపు













కానూరు ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్

కానూరు పంచాయతీ లోని కానూరు గ్రామం లోని కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటవ తారీకు ఆదివారం రావటం వలన పెన్షన్ ఒకరోజు ముందస్తు గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు,సామాజిక భద్రత పెన్షన్ తీసుకుంటున్న భర్త ప్రమాదవశాత్తు, లేదా అనారోగ్యశీకారణంగా, వృధాప్య వయస్సు లో చనిపోతే అతని భార్యకు ఆ తదుపరి నెల నుంచే పింఛను అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచిగా ఉందని చెప్పారు, దేశములో ఎక్కడ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకము ను చాల సమర్థ వంతంగా మన ముఖ్య మంత్రి గారు నిర్వహిస్తున్నారని తెలియచేశారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్ గారు , దివి మహేష్, బొల్లిశెట్టి నాని, వంక నాగమల్లేశ్వరావు,ఆముదాలపల్లి వెంకటేశ్వరావు, బోట్ల వెంకటేశ్వరావు, ఆముదాలపల్లి పిచ్చయ్య, గోవ్వాడ లక్ష్మణ, మరీదు వీరరఘవరావు, తదితరులు పాల్గొన్నారు

# టైలర్స్ డే దినోత్సవ వేడుకలు



తెనాలి ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)

లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలిస్నేహ ఆధ్వర్యంలో శనివారం 'టైలర్స్ డే' సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకులు లయన్ కాకరపర్తి సుబ్రహ్మణ్యం సహకారంతో తెనాలి ఏ ఎస్ ఎన్ కళాశాల ఎదురురోడ్డులోవున్న పల్లవి డెంటల్ క్లినిక్ ఆవరణయందు టౌన్ టైలర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రీమెన్స్ టైలర్స్ మాస్టర్ ఖాశింఖాన్ ను శాలువా, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిక చేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ నేరెళ్ళ వెంకట కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులు తయారీ వల్ల టైలరింగ్ వృత్తిలో సరైన ఆదాయం లేక టైలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి పని కల్పించి ఆదరించాలని అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు లయన్ కాకరపర్తి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1846 లో విలియం ఎలియాస్ హోవే కుట్టుమిషన్ ఆవిష్కరించిన రోజును 'టైలర్స్ డే' గా వేడుకలు జరుపుకుంటారని దుస్తులు అందంగా రూపొందించటం లో టైలర్ల కష్టానికి సృజనాత్మకతకు అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ సాతులవారి రామ్ ప్రసాద్, ట్రెజరర్ కడియాలపల్లవి సభ్యులు తుల్లిమిల్లివరప్రసాద్, కొలిజేటి రమేష్, అయినాల మల్లీశ్వరరావు, తుమ్మల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, వారికి కావాల్సిన సహకారం అన్ని విధాల అందిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్**

శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పాలసీ కింద జిల్లాలో 850 దరఖాస్తులు అందగా అందులో 755 దరఖాస్తులకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ఆమోదించామన్నారు. ఇంకను పెండింగ్లో ఉన్న 95 దరఖాస్తులను వేగవంత వాణిజ్యం కింద సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం కింద 2079 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా 897 దరఖాస్తులకు 8.26 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పీఎంఈజీపి పథకం కింద 239 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా అందులో 142 యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకున్న 12 భారీ కంపెనీలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలను సత్వరమే కల్పించి పరిశ్రమలు నెలకొల్పుటకు చొరవ చూపాలన్నారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా పరిశ్రమల నెలకొల్పుటకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, కార్యశాలలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.అన్ని నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఈ, నానో పార్కులు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పామర్రు నియోజకవర్గంలో అయినంపూడి 6.91 ఎకరాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్క్ ఏర్పాటు చేయుటకు అన్ని పనులు వచ్చే మార్చి నెలాఖరిలోగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో 5 ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్ లకు3 కోట్ల 97 లక్షల 40 వేల 467 రూపాయల పెట్టుబడి రాయితీ, అమ్మకం పన్ను తిరిగి చెల్లింపు రాయితీ, స్టాంపు డ్యూటీ తిరిగి చెల్లింపు రాయితీలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్ వెంకటరావు, ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కృష్ణాజిల్లా మచిలీపట్నం వారిచే జారీ చేయబడినదిపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడు మాట్లాడుతూ చెప్పిన అంశాలను జిల్లా కలెక్టర్ చెప్పిన అంశాలను అంశాలకు సమ్మతి తెలుపుతూ సమ్మర్ వేసవికాలంలో కోర్సులను 21 రోజులు పదవి రోజులు 21 రోజులు మూడు నెలలకు కోర్సులు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు ఆన్లైన్ కోర్సులను కూడా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారుఆడిటోరియంలో కనీసం 50 గదులను ఏర్పాటు చేసి వసతి కల్పించాల్సి ఉంటుందన్నార్వరలో అంతర్జాతీయ ఉత్సవాన్ని నిర్వహణకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు

## దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

### - ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ



విజయవాడ ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్

దేశంలోనే అతి పెద్ద సామాజిక భద్రతా కార్యక్రమంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నిలిచిందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు.శనివారం ఉదయం 13వ డివిజన్ డొంకరోడ్డు ఏరియలో గద్దె అనురాధ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ తో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వీరంకి డాంగే కుమార్ కమ్యూనిటీ హాలులోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం హెచ్ మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందని అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం పింఛన్ల కోసం నెలకు రూ.1300 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.2700 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. "సంక్షేమం అభివృద్ధి సమపాలన" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఒకవైపు మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరోవైపు సామాజిక భద్రత కల్పనలో సమతుల్య విధానాన్ని అనుసరిస్తోందని అన్నారు.ప్రత్యేకంగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు నెలకు రూ.15,000 ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల ఉన్న మానవతా దృక్పథాన్ని చాటుకుంటోందని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డయాలసిస్ పేసెంట్స్ కి కొందరికే పింఛన్ ఇవ్వగా నేడు కూటమి ప్రభుత్వం డయాలసిస్ చెయించుకుంటున్న ప్రతి ఒక్కరికి రూ.10 వేలు చొప్పున ప్రతి నెలా సమయానికి పెన్షన్ అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి రూ.2 వేలు ఉన్న పెన్షన్ రూ. 3 వేలు చేయడానికి ముక్కి ములుగుతూ 5 సంవత్సరాలు పట్టిందన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో, డివిజన్లో లబ్ధిదారులకు చేరువై, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా సంక్షేమ పథకాలు మరింత విస్తరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, వీరంకి కృష్ణకుమారి, శొంఠి నాగేశ్వరరావు, షేక్ నాగూర్, కొత్రపాటి శ్రీనివాస్, మాదిరెడ్డి రవి, హారిక, మానస, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలి

## - ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు







అవనిగడ్డ:

జనసేన ఉద్యమి సభ్యత్వాలు అత్యధిక సంఖ్యలో నమోదు చేయాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సాధకులకు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో పిఠాపురం స్థాయిలో సభ్యత్వ నమోదు కావాలని కోరారు. ప్రణాళికతో ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలో ఆశించిన భాగస్వామ్యం పొందాలంటే, సభ్యత్వ నమోదు కీలకం అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా నామినేట్ పదవులు తీసుకున్న 175మంది అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పదవి - బాధ్యతను గుర్తించి అందుకు అనుగుణంగా తమ బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, నామినేట్ పదవుల వారు తమ గ్రామ సాధకులకు తప్పనిసరిగా లక్ష్య సాధనకు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతకు పార్టీ సభ్యత్వాలే కొలమానం, పార్టీ బలం చూపించే ఆస్కారంగా గుర్తించాలని సూచించారు. దీనికి తోడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కూడా దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి పార్టీలో చేరే వారి సంఖ్య పెరిగేందుకు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా పార్టీ



అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలు సాధించాలని కోరారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గత ఏడాది నమోదైన సభ్యత్వాలు, రెండు రోజులుగా నమోదైన సభ్యత్వాల గణాంకాలు, తాజాగా అత్యధిక రెన్యూవల్స్, నూతన సభ్యత్వాలు చేసిన వారి పేర్లు వివరించారు. నియోజకవర్గంలో సాధకులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభించి లక్ష్యాలు సాధించాలని సూచించారు.అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి



వేణుగోపాల్, రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మర్రె గంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, డీసీ చైర్మన్లు, దేవస్థానం చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, టీసీ ఉపాధ్యక్షులు, ఆసుపత్రి డైరెక్టర్లు, నీటి సంఘాల డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధకులు, ఐటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల శంకరరావు రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

# జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, వారికి కావాల్సిన సహకారం అన్ని విధాల అందిస్తామని ప్రభుత్వ రాయితీలు మంజూరు చేస్తాం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మార్చి 28లక్ష్యం న్యూస్

శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి పరిశ్రమల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పాలసీ కింద జిల్లాలో 850 దరఖాస్తులు అందగా అందులో 755 దరఖాస్తులకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ఆమోదించామన్నారు. ఇంకను పెండింగ్లో ఉన్న 95 దరఖాస్తులను వేగవంత వాణిజ్యం కింద సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం కింద 2079 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా 897 దరఖాస్తులకు 8.26 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పీఎంఈజీపి పథకం కింద 239 దరఖాస్తులను రుణం మంజూరు కోసం బ్యాంకులకు పంపగా అందులో 142 యూనిట్లు నెలకొల్పడం జరిగిందన్నారు.









ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకున్న 12 భారీ కంపెనీలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలను సత్వరమే కల్పించి పరిశ్రమలు నెలకొల్పుటకు చొరవ చూపాలన్నారు. ర్యాంపు కార్యక్రమం ద్వారా పరిశ్రమల నెలకొల్పుటకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాలు, కార్యశాలలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.అన్ని నియోజకవర్గాల్లో ఎం ఎస్ ఎం ఈ, నానో పార్కులు ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. పామర్రు నియోజకవర్గంలో అయినంపూడి 6.91 ఎకరాల్లో ఎంఎస్ఎమ్ఈ పార్క్ ఏర్పాటు చేయుటకు అన్ని పనులు వచ్చే మార్చి నెలాఖరిలోగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో 5 ఎం.ఎస్.ఎం.ఇ యూనిట్ లకు3 కోట్ల 97 లక్షల 40 వేల 467 రూపాయల పెట్టుబడి రాయితీ, అమ్మకం పన్ను తిరిగి చెల్లింపు రాయితీ, స్టాంపు డ్యూటీ తిరిగి చెల్లింపు రాయితీలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్ వెంకటరావు, ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడిని అంతర్జాతీయ నాట్య కళా పీఠంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తాం

## అమరజీవి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడు

**మచిలీపట్నం ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్**

శనివారం మధ్యాహ్నం ఉపకులపతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో నగరంలోని వారి చాంబర్లో కూచిపూడి అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చెప్పిన అంశాలకు సమ్మతి తెలుపుతూ అన్ని విధాల సౌకర్యాలు కల్పించి కూచిపూడి నాట్యకళా పీఠాన్ని అంతర్జాతీయ నాట్య కళా పీఠంగాతీర్చిదిద్దుతామన్నారు. వేసవికాలంలో కోర్సులను 15 రోజులు, 21 రోజులు, మూడు నెలల కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆన్లైన్ కోర్సులను కూడా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఆడిటోరియం నిర్మించి అందులో కనీసం 50 గదులను ఏర్పాటు చేసి వసతి కల్పిస్తామన్నారు. త్వరలో అంతర్జాతీయ ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి లోని శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం లో వృత్తిపరంగానే కాకుండా కొంతమంది అభిరుచిగా కూడా నేర్చుకునేందుకు



వస్తున్నారన్నారు. అయితే అక్కడ రెగ్యులర్ కోర్సులే కాకుండా 15 రోజులు, నెల, రెండు నెలలు కోర్సులు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఆ విధంగా చేయడం వలన ఎంతోమంది ప్రముఖులకు కూడా కూచిపూడి నేర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు.అంతేకాకుండా అక్కడ ఒక ఆడిటోరియం నిర్మించి వసతి కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ఒక వాస్తు శిల్పిని గుర్తించి వారి ద్వారా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల నుండి సిఎస్సార్ నిధులు, దాతల నుండి ఫౌండేషన్ లను సంప్రదించి కావాల్సినన్ని నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు.కూచిపూడి గ్రామంలో రాష్ట్రీయ గ్రామీ స్వరాజ్ అభియాన్( ఆర్ జి ఎస్ ఏ) కింద 50 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత రహదారులు నిర్మించడం జరుగుతుందని, త్వరలో పూర్తికానున్నాయన్నారు.. కూచిపూడి నేర్చుకున్న ప్రముఖుల జాబితాను కూడా సేకరించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి ఏ ఏ పథకాలు జిల్లాకు పనికి వస్తాయో వాటి వివరాలు సేకరించాలన్నారు. పి...ఫోర్ లో భాగంగా 12 కుట్టుమిషన్లను మహిళలకు అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు 22 లక్షల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలను సిఆర్డిఏ కి పంపామని వారి నుండి నిధులు రాగానే పనులు మొదలు పెడతామన్నారుఈ సమావేశంలో కలెక్టర్ ఛాంబర్ నుండి జడ్పీసీఈఓ కే.కన్నమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, భూగర్భ జల శాఖ అధికారి బిందు శ్రీ,, కూచిపూడి తహసిల్దారు మస్తాన్, ఎంపీడీవో సుహాసిని, కూచిపూడి నాట్య కళాకారులు వెంపటి సత్య ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అంకబాబు, స్థానిక నాయకులు అమరబలేశ్వరరావు, ఆన్లైన్లో ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, టూరిజం కన్సల్టెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల్ని ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా.

## మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

**-వ్యవసాయంలో ఏఐ పరిజ్ఞానంతో రైతుల్ని రాజుల్ని చేయాలన్నదే ఆయన ఆలోచన**
**-శనగలకు బయట గిట్టుబాటు ధర లేనందునే ప్రభుత్వం కొనుగోళ్లకు సిద్ధమైంది.**
**-బహిరంగ మార్కెట్లో క్వింటాల్ కు రూ.5,100 ఇస్తున్నారు**
**-జీడీసీఎమ్ఎస్ఎస్సీలు, సొసైటీల ఆధ్వర్యంలో రూ.5,875 కి కొంటారు**
**-పాత మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రత్తిపాటి**

చిలకలూరిపేట ఫిబ్రవరి - 28 (లక్ష్యం న్యూస్) ఆరుగాలం శ్రమించే అన్నదాతలను ఆదుకోవడంలో, వారి కష్టమొచ్చినప్పుడు తోడుగా నిలవడంలో రైతు పక్షపాతి అయిన చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా నిలుస్తారని ప్రత్తిపాటి తెలిపారు. శనివారం స్థానిక పాత మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వ నిర్వహణలో జీడీసీఎమ్ఎస్ఎస్సీ, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పాత మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రత్తిపాటి, జీడీసీఎమ్ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు, కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ప్రత్తిపాటి. వారి అభిప్రాయాలు, ఆలోచనలను మార్క్ ఫెడ్ అధికారులకు తెలియచేశారు. శనగల కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలని దిగుబడి తక్కువగా ఉన్నందున ప్రతిరైతుకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గతంలో పొగాకు, మిర్చికి అదనంగా బోనస్ ఇచ్చిన చంద్రబాబు కూటమిప్రభుత్వంలో మిర్చి, పొగాకు, మామిడి రైతుల్ని ఆదుకున్నారు. కష్టకాలంలో రైతులకు అండగా నిలవడంలో చంద్రబాబు తర్వాతే ఏ ముఖ్యమంత్రైనా ఉంటారని, ఇదే వాస్తవమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో 2014-19 మధ్య కూడా పలు పంటలకు సరైన మద్దతు ధర లేనప్పుడు చంద్రబాబు రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. పొగాకుకు క్వింటాలుకు అదనంగా రూ.2వేలు, మిర్చికి రూ.1500లు చెల్లించి రైతులకు అండగా నిలిచారన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మిర్చి రూ.11వేలకు కొనేలా చేశారని, మామిడి, పొగాకు రైతుల్ని ఆదుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఏఐ పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి, రైతుల్ని రాజులుగా మార్చాలన్న గొప్ప ఆలోచనలోచంద్రబాబు ఉన్నారని,ఆ దిశగానే ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన బిల్ గేట్స్ తో సంప్రదింపులు జరిపారని



ప్రత్తిపాటి పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.5 వేల నుంచి రూ.5,100 మాత్రమే చెల్లిస్తున్నందున కూటమిప్రభుత్వం శనగల కొనుగోళ్లకు సిద్ధమైందని ప్రత్తిపాటి చెప్పారు. జీడీసీఎమ్ఎస్ఎస్సీలు, సొసైటీల ద్వారా క్వింటాలుకు రూ.5,875లు శనగరైతులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది శనగల కొనుగోళ్లలో పారదర్శకంగా వ్యవహరించాలని, శనగల్లో తేమశాతం పెద్దగా ఉండదు కాబట్టి, రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధర దక్కేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, మహిమార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, మార్క్ ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, బిజినెస్ మేనేజర్ హరిగోపాల్, డిఏవో జగ్గారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జూనియర్ కళాశాల విద్యార్థినికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి



ప్రతిభచాటిన విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
హార్ట్ ఫుల్‌నెస్ జాతీయ సమస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం అఖిల భారత స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక పల్నాడు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని పఠాన్ జుబేదా తబస్సుమ్ పల్నాడు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. "ఇతరుల మద్దతు లేకుండా వ్యక్తిగత పరిణామం సాధ్యం కాదు" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో ఆమె ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని సాధించింది. అదేవిధంగా కళాశాలకు చెందిన విద్యార్థినులు రాచమడుగు సుహాశ్రీ, కె. లక్ష్మీ గోవిందమ్మ, షేక్ నజ్మాలు కూడా తమ ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సమస్థ ప్రతినిధులు కూకట్ల శ్రీనివాసరావు, పాశం కృష్ణారెడ్డి, గాజుల నాగేశ్వరరావు, కూకుట్ల లక్ష్మీ చెన్నకేశవరావు, జె.వి.కే.ఎస్ ప్రసాదు, కళాశాల ప్రిన్సిపాల్ శివ భాస్కర్ ఆధ్వర్యంలో విజేత విద్యార్థినులకు సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం గర్వకారణమని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి తెలిపారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు, వారి అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడతాయని సమస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థుల విజయంపై కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జల్ జీవన్,అమృత్ స్కీములతో తాగునీరు, వరికపూడిశెలతో సాగునీరిస్తాం

## విషప్రచారం ఆపకపోతే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే జూలకంటి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
జల్ జీవన్,అమృత్ స్కీములతో తాగునీరు, వరికపూడిశెలతో సాగునీరిస్తామని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శనివారం 28, 29 వార్డుల్లో రూ.2.55 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంలో నియోజకవర్గాన్ని దోచుకున్న పిన్నెల్లి సోదరుల అవినీతి ప్రజలు మరవబోరని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. రూ.1200 కోట్ల జల్ జీవన్ మిషన్, రూ.130 కోట్ల అమృత్ పథకాలతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రూ.3,100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి పల్నాడు ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో విష ప్రచారం మానుకోకపోతే తగిన చర్యలు తీసుకుంటామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు పింఛన్ల పండుగ





బాపట్ల, ప్రకాశం బ్యూరో/ చీరాల/ కొండేపి/ పర్చూరు ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆదేశాలతో ఒకరోజు ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ చేసారు. అధికారులు



ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ క్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య వేటపాలెం మండలం సజ్జవారి వీధిలోనూ, చీరాల మండలం ఈపురుపాలెం పురుగులపేట నందు40 ఇళ్ళకు కూటమి నాయకుల తో కలిసి పింఛన్ల పంపిణీ చేశారు. పర్చూరులో అధికారులు ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.
ప్రకాశం జిల్లా ఒంగోలులో ఎమ్మెల్యే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అలానే కొండేపి నియోజకవర్గంలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, టంగుటూరు మండలం అధికారులు ప్రజాప్రతినిధులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూచంద్రన్న మీ ఇంటికి నన్ను పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇస్తున్నామని ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని లబ్ధిదారులతో అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అవ్వ తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఒకటవ తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే 28 వ తారీకు పింఛన్లు పంపిణీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో ఎన్నడూ లేని విధంగా అన్ని





ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తుందని. మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయాగ్రామల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# నాసా తో పోటీ స్థాయికి భారత్

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ**

**- వర్సిటీ లో సైన్స్ ఎక్స్పో**






**కృష్ణా విశ్వవిద్యాలయం: మచిలీపట్నం ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్**

శాస్త్ర సాంకేతిక రంగం లో భారత దేశం అద్భుతాలు సృష్టిస్తుందని, నాసా తో పోటీ పడే స్థాయికి వెళ్ళిందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం లో సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఇరవై ఐదు సంవత్సరాలు భారతదేశానివే అని, సాంకేతిక రంగం లో అమెరికా, చైనా లను అధికమించడం తథ్యం అన్నారు. దేశంలో యువశక్తి అధికంగా ఉండటమే గొప్పవరం ఆనీ చెప్పారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన బెల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫణికుమార్ మాట్లాడుతూ ప్రకృతితోనే సైన్స్ ముడిపడి ఉందన్నారు. నేడు బెల్ కంపెనీ ఆప్టికల్స్ విభాగం లో అద్భుతమైన ప్రగతి సాధించడానికి కారణం పరిశోధనలు చేయడమేనని చెప్పారు. ఎస్ ఎస్ డి పాలిమర్స్ డైరెక్టర్ డాక్టర్ దత్తప్రసాద్ మాట్లాడుతూ ఏ దేశానికి లేని యువశక్తి భారత దేశానికి అద్భుత శక్తిగా మారబోతుందన్నారు. తమ కుటుంబానికి శాస్త్ర సాంకేతిక రంగం పై ఉన్న మక్కువతో మచిలీపట్నం లో ఆంధ్రా సెంటిఫిక్ కంపెనీ ఏర్పాటులో రామ్మూర్తి పంతులు తో తమ తండ్రి భాగస్వాములయ్యారున్నారు. బయో టెక్నాలజీ, బయో సైన్సెస్ విభాగం అధిపతి ఆచార్య మారుతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష తదితరులు ప్రసంగించారు. తొలుత సర్ సి వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఎక్స్పో లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.8.40 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన చేసిన

## మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

**నియోజకవర్గంలోని రోడ్ల సమస్యని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను.**
**- ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వం రోడ్ల సమస్యను పరిష్కరిస్తుంది.**

చిలకలూరిపేట, ఫిబ్రవరి - 28 (లక్ష్యం న్యూస్) నియోజకవర్గంలోని అన్నిప్రధాన, ఇతర ఆర్ & బీ రోడ్ల నిర్మాణం, విస్తరణ, మరమ్మతులు, అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించానని, ప్రాధాన్యతాక్రమంలో ప్రభుత్వం త్వరలోనే రోడ్లసమస్యను పరిష్కరిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. రూరల్ మండలం కట్టుబడివారిపాలెం, నాదెండ్ల మండలంలో సాతులూరు గ్రామలలో రూ.8.40 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. యూటీ నుంచి కట్టుబడివారి పాలెం (కమ్మవారి పాలెం మీదుగా), వేలూరు గణపవరం రోడ్డుకు 4కోట్ల రూపాయల నిధులతో అలానే సాతులూరు గ్రామం నుండి దింతెనపాడు గ్రామం వరకు 4.40 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల మరమ్మతులకు శనివారం ప్రత్తిపాటి కూటమినాయకులతో పనులు ప్రారంభించారు.. అనంతరం ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలమే

నియోజకవర్గంలోని రోడ్ల సమస్యను మొన్ననే అసెంబ్లీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేశానని, రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు.



చిలకలూరిపేట నుంచి కోటప్పకొండకు వెళ్లే అన్నిరోడ్లను అభివృద్ధి చేయాలని కోరానన్నారు. నరసరావుపేట రోడ్డు విస్తరణ అంశం కూడా ప్రభుత్వ దృష్టిలో ఉందన్నారు. యూటీ నుంచి చిలకలూరిపేట ఆర్ & బీ రోడ్డు మరమ్మతు పనుల్ని రూ.4కోట్లతో చేపట్టామని, ఈ రోడ్డు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ రోడ్డును 3 నెలల్లో పూర్తిచేయాలని గుత్తేదారులకు స్పష్టంగా చెప్పామని ప్రత్తిపాటి చెప్పారు. రోడ్లు బాగుపడితే భూముల ధరలు కూడా పెరుగుతాయన్నారు. ప్రజల జీవితాల్లో మంచి మార్పులు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ల సంకల్పమని, కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే అన్నివర్గాలకు తప్పకుండా మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి జాకోబు రాజు, గ్రామ నాయకులు చెంగంశెట్టి సాంబశివరావు, ముత్యాల రామారావు, ముత్యాల వీరాంజనేయులు, చెన్నంశెట్టి నాగంజనేయులు, వజ్జ సింగయ్య, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, నాతని రాఘవయ్య, సాతులూరు గ్రామ నాయకులు, ఆర్&బి డి.ఈ వి నరేంద్ర రెడ్డి, అధికారులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







కొండేపి ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:

40 వ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వల్లూరు ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు తాము తయారు చేసిన సైన్స్ నమూనాలు, ప్రయోగాలతో అలరించారు. సైన్స్ ఆవిష్కరణలకు సంబంధించిన పోస్టర్లతో పాఠశాల ఆవరణ ను అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశం లో పాఠశాల హెడ్మాస్టర్ మందాడి రమణయ్య సర్ సివి రామన్ జీవిత చరిత్ర ను, ఆయన గొప్ప ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ను గూర్చి వివరించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నారాయణ రావు మాట్లాడుతూ, కాంతి పరిక్షేపణను విశదచారు. జీవశాస్త్ర ఉపాధ్యాయిని నివేదిత, సైన్స్ మానవ జీవనం లో ఎలా భాగమో తెలియచేస్తూ సైన్స్ అభ్యసిస్తున్న పిల్లలు అందరూ శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండాలన్నారు. అనంతరం సి.వి. రామన్ జీవిత చరిత్ర వీడియోను ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వేడుకలలో పాల్గొన్నారు.

## వైభవంగా వేద స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.

చిలకలూరిపేట, ఫిబ్రవరి - 28 (లక్ష్యం న్యూస్) పట్టణంలోని పోలిరెడ్డిపాలెం,మదర్ తెరిసా కాలనీ నందు ఉన్న వేద స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకములైన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు కిడ్నీల పనితీరు, వరదలు నియంత్రణ ,అగ్ని పర్వతాలు, పౌష్టిక ఆహారము అలవాట్లు ఆరోగ్యము, ప్రకృతి వ్యవసాయం, పరిశుద్ధ జలము, ఊపిరితిత్తుల పని చేయు విధానం సౌర విద్యుత్ విధానం ,మురికనీటి శుద్ధికరణ, సౌర విద్యుత్తు, మైక్రోస్కోప్ పని విధానం, జీర్ణక్రియ పనితీరు ,నాడీ కణాల పనితీరు, మెరుపుల ద్వారా విద్యుత్ ఉత్పాదన, పవన విద్యుత్తు ,విశ్వము నమూన, ప్రాజెక్టులను ప్రదర్శించారు .ఈ ప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ శ్రీ,గిరి పెర్సీస్వరూప అభినందించారు . ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని ఆత్మవిశ్వాసాన్ని పట్టుదలను వారి భావి జీవితానికి దోహదపడతాయని అన్నారు . అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి శ్యామ్యూల్ విద్యార్థులందరిని అభినందిస్తూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28 న జరుపుకుంటాము కారణం మా భారతీయ , భౌతిక భౌతికశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత భారతరత్న ,సర్ సి వి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ . రామన్ ఎఫెక్ట్ అనగా ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్ని రామన్ ఎఫెక్ట్ అంటారు. అలాగే వారు చేసిన కృషికి గుర్తింపుగా ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటున్నాం .సర్ సివి రామన్ 1888 నవంబర్ 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ రామనాథన్ అయ్యర్ పార్వతి అమ్మాల్ దంపతులకు రామన్ జన్మించారు. పది సంవత్సరాల వయసులోనే పంచిన ధర్మాలపై పరిశోధనా వ్యాసాలు రాశారు .వీటికి లండన్ లోని ఫిలాసఫికల్ మ్యాగజైన్ వాటిని ప్రచురించారు. తన పరిశోధన. శబ్ద శాస్త్రం నుండి కాంతి వైపుకు మళ్లించి వాటి ద్వారా ద్రవాలు వాయువులు పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణ గురించి పరిశోధన ఈ రామన్ ఎఫెక్ట్ కు దారి తీసింది అని తెలిపారు









. విద్యార్థులందరినీ అభినందించారు. పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మన జీవితము సైన్స్ తో ఆధారపడి ఉందని సెన్స్ మన జీవన విధానము లేదని తెలిపారు అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ విద్యార్థుల నుద్దేశించి సైన్స్ అనేది మన జీవితానికి ముడిపడి ఉన్నది ప్రతి ఒక్క మానవుడిలో వారి జీవితంలో వారు చేసే పనుల్లో ,వారు ఉపయోగించే ప్రతి వస్తువులపై సైన్స్ ముడిపడి ఉన్నది ,.మనం తినే ఆహారం మనము పీల్చుకునే గాలి ,త్రాగే నీరు, వాడే ప్రతి వస్తువు కూడా కలుషితము కాకుండా వాటిని ఉపయోగించే విధానము పరిశోధన ద్వారా మనము తెలుసుకుంటాం . మనం ఉపయోగించే ప్రతి వస్తువు అనేక శాస్త్రవేత్తల యొక్క సృజనాత్మక సృష్టి అని మనం తెలుసుకోవాలి .ప్రతి విద్యార్థి సృజనాత్మక శక్తిని పెంచుకోవాలంటే సైన్స్ పై అవగాహన ఆశ పట్టుదల ఉంటే ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించడం కష్టమేమీ కాదు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు పాల్గొనడం వల్ల వారి భావి భారత జీవితము అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుంది అనడంలో సందేహం లేదు అని తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులను చూసి ఆనంద పరవసులయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ భౌతిశాస్త్ర జీవ శాస్త్ర ఉపాధ్యాయులు సుధారాణి, క్రాంతి, పరిమల ఉపశాఖాధిపతులు విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుక

### - బలుసుల పాలెం గ్రామం





**చెరుకుపల్లి ( ఫిబ్రవరి 28):- లక్ష్యం న్యూస్**

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో మరియు రేపల్లె శాసనసభ్యులు & రెవిన్యూ అండ్ స్టాంప్ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు శ్రీ అనగాని శివప్రసాద్ గారి సూచనలతో బలుసుల పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకలో పెన్షన్ దారునికి పెన్షన్ నగదు అందజేస్తున్న సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి కొనకాల రవి కిరణ్ పేరం శంకర్ బాబు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాగోలు తిరుపతయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చల్లపల్లి ఘనంగా శ్రీ విజయ అకాడమీలో జాతీయ సైన్స్ దినోత్సవం













**చల్లపల్లి : ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్**

స్థానిక శ్రీ విజయ అకాడమీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ముందుగా నోబుల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన 250 పైగా సైన్స్ ప్రాజెక్ట్స్ ను ప్రదర్శించారు. బిందు సేద్యం చంద్రయాన్ 3 హైడ్రో ఎనర్జీ మైక్రోస్కోప్ తెలుసుకో సోలార్ ఎనర్జీ చెట్ల యొక్క శాస్త్రీయ నామాలు వాటి ఉపయోగాలు వాటర్ రాకెట్ రక్త పరీక్ష మూత్రపిండాలు గుండె కాలేయం భూకంపాన్ని ముందుగా పసిగట్టే పరికరం లాంటి వినూత్న సైన్స్ ప్రాజెక్ట్స్ ను ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ ను ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు సందర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ అధ్యాపకులు దివ్య,కోటేశ్వరరావు, రాజు, లీలారాణి, , నీలిమ, యోనా, రేష్మ అస్లం భాష, హెప్సిబా, స్వాతి పర్యవేక్షించారు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ సైన్స్ డే వేడుకలు



విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సైన్స్ డే ప్రాజెక్టులను రిబ్బన్ కట్ చేసిన అనంతరం సివి రామన్, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామ ఎఫెక్ట్ కనుగొన్నందుకు 1930 లో ఆయనకు నోబెల్ బహుమతి లభించినందుకు గుర్తుగా ఈ రోజును సైన్స్‌డేగా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరిష్ చంద్ర, ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఉపాధ్యాయులు శకుంతల, ప్రత్యూష, పుష్పకళ, శ్రీలక్ష్మిరెడ్డి, అంజయ్య నాయక్, సైదారావు, బాలనాగ లక్ష్మి, హనీఫా, తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను

## ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్













పెడన ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్

నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ఎంతగానో దోహదపడుతుందని పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు పేర్కొన్నారు.బంటుమిల్లి మండలంలో 16మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల 60 వేల 868 రూపాయల విలువైన చెక్కులను ఆయన స్వయంగా వారి ఇంటీ వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జవీ=ఖీ చెక్కులను అందజేసిన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ విడతలో పెడన నియోజకవర్గం ( జవీ=ఖీ, ఌాజ ) 46 మందికి 43,95,309 లక్షలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ



- ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్
- ఘనంగా ఏర్పాటు చెసిన సీఐ రవీందర్ రెడ్డి

**బొల్లారం ఫిబ్రవరి 28 ( లక్ష్యం ప్రతినిధి)**

బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్ ని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను పోలీస్ అధికారులు, సిబ్బంది, రాజకీయ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిష్టా రెడ్డి,బొల్లారం డివిజన్ పరిధిలోని అన్ని పార్టీ నాయకులు,ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు సేవలు అభినందనీయం : ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రశేఖర్



మాచర్ల లక్ష్యం ప్రతినిధి : గ్రామీణ నీటిపారుదల శాఖలో సుమారు నాలుగు దశాబ్దాలపాటు వివిధ హోదాల్లో సేవలందించిన సీనియర్ అసిస్టెంట్ ఏ. నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహ ఆవరణలో నిర్వహించిన నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మృదుస్వభావం, అంకితభావంతో విధులు నిర్వహించిన నాగేశ్వరరావు పదవీ విరమణ శాఖకు లోటుగా భావించినప్పటికీ, ఉద్యోగ జీవితంలో ఇది సహజమైన ఘట్టమని తెలిపారు. విశ్రాంతి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పై అధికారులు, సహోద్యోగులు, సిబ్బంది అందించిన సహకారంతోనే తాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలిగానని తెలిపారు. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈ గోపాల్‌సింగ్ నాయక్, ప్రాజెక్టు డీఈ కాశిరెడ్డి, ఏఈలు బాలునాయక్, వి. వెంకటేష్, నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ రేపు ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే లబ్ధిదారుల ముంగిటకే నగదు





అవనిగడ్డ ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్
:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, అవనిగడ్డలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. రేపు (ఆదివారం) సెలవు దినం కావడంతో, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. టీడీపీ నాయకులు స్వయంగా పాల్గొని, వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు పెన్షన్లను అందజేశారు. ఉదయం నుండే పంపిణీ ప్రక్రియ ప్రారంభించి, సకాలంలో నగదు అందేలా చర్యలు తీసుకున్నారు. పెంచిన పెన్షన్ మొత్తాన్ని నేరుగా ఇంటి వద్దే అందుకోవడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ పార్టీ నాయకులు దాసినేని శ్రీనివాసరావు,ఘంటసాల రాజమోహనరావు,షేక్ బాబావలి,బట్టు నరసింహారావు,మెగవత్తు గోపి,జట్టావత్తు శ్రీను,కొండవీటి గోవింద్,మైల హరిబాబు,గాలం శ్రీను,కైతేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ప్రాముఖ్యత

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**- మోదుమూడిలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**






**అవనిగడ్డ: ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్**
కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాముఖ్యత ఇస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం అవనిగడ్డ మండలం మోదుమూడిలో ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. ఒకటో తేదీ ఆదివారం వచ్చే ప్రతి నెలా ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు సొమ్ము పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, సర్పంచ్ బచ్చు బేబీ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గ్రామ ప్రముఖులు బచ్చు వెంకట నారాయణ, కూటమి నాయకులు బచ్చు శ్రీహరి, బచ్చు మల్లి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేలు అమలు చేసి జీతాలు పెంచాలని కోరారు. అర్హత కలిగిన వీఆరఏలను వీఆర్వోలు, రికార్డు అసిస్టెంట్లుగా వన్‌టైమ్ సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆరఏలుగా నియమించాలని, అటెండర్-నైట్ వాచ్‌మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని తెలిపారు. అక్రమంగా విధిస్తున్న నైట్ వాచ్‌మెన్, అటెండర్ డ్యూటీలను రద్దు చేయడంతో పాటు రీ-సర్వే పేరుతో ఇతర గ్రామాలకు పంపుతున్న విధులను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వీఆరఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ తీగల రామారావు, వైస్ ప్రెసిడెంట్ పొన్నాల రవికుమార్, సెక్రటరీ వలి, దారీ వేముల దానయ్య, మాచర్ల అచ్చయ్య, షేక్ సైదా వలి, మాచర్ల చెన్నయ్య, మారుపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు


డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి వినతిపత్రమిస్తున్న విఆరఏలు

# మానవత్వానికి ప్రతిరూపం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.అశోక్ కుమార్ - ఏ.ఈ సురేంద్ర.

యడ్లపాడు, ఫిబ్రవరి - 28 (లక్ష్యం న్యూస్)
విధి నిర్వహణలో విధులు సక్రమంగా నిర్వహిస్తూ ఆపదలో ఉన్న యువకుడిని కాపాడి చిలకలూరిపేట విద్యుత్ శాఖాధికారులు తమ మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే చిలకలూరిపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, ఎడ్లపాడు అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఈ సురేంద్రలు విద్యుత్ బిల్లుల వసూలు నిమిత్తం బోయపాలెం వెళ్తుండగా మార్గమధ్యలో చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయంలో నివసించే ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాద ఘటనను గమనించిన అధికారులు, వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి,బాధితుడిని సకాలంలో వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక వ్యక్తిని ప్రాణాపాయ పరిస్థితి నుండి తప్పించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, ఏ.ఈ సురేంద్రల పై స్థానికులు, ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



# ముదిరాజ్ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 28 (లక్ష్యం ప్రతినిధి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలో కమిటీ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ భవనం పూజా కార్యక్రమంలో, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ కమిటీకి మరియు గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి కావలి గణేష్ మరియు కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థినిలకు ఉచిత కంటి పరీక్షలు

**రూ. 20 వేల విలువైన కళ్ళజోళ్ళ పంపిణీ**


ఉచిత కళ్ళజోళ్ల అందుకున్న విద్యార్థినులతో క్లబ్ సభ్యులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ అలవల రామకృష్ణారెడ్డి విద్యార్థినిలకు ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించి, చూపు సమస్యలు ఉన్న వారికి సుమారు రూ.20 వేల విలువైన కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ దివాకర్, డాక్టర్ కొండవీటి రామకోటయ్య హాజరై మాట్లాడారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే సూక్తి కంటి చూపు ప్రాముఖ్యతను తెలియజేస్తుందని, విద్యార్థి దశలోనే కంటి సంరక్షణపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థినిల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్య ప్రసాద్, సభ్యులు పఠాన్ నాగూర్ వలి, కోనేరు శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కవితతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహణ


పరీక్షలు రాస్తున్న మహిళలు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
అక్షరాస్యతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా భవనంలో ప్రీఫైనల్ పరీక్షలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ పరీక్షలు సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ డి. వేణు బాబు కార్యక్రమంలో పాల్గొని పరీక్షా నిర్వహణను పరిశీలించారు. అభ్యాసకులతో మాట్లాడి వారి విద్యాపట్ల ఆసక్తిని అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారడం ద్వారా అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు నేర్పించడమే లక్ష్యమని అధికారులు వెల్లడించారు. పరీక్షలకు హాజరైన అభ్యాసకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, మాస్టర్ ట్రైనర్లు మరియు నగరపాలక సంస్థ అధికారులు పాల్గొని పరీక్షల నిర్వహణలో సహకరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న ఉష్ణోగ్రతలు




బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మారిన వాతావరణం నేపథ్యంలో, తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడు రోజులు పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రభావంతో వాతావరణం మారుతుందని పేర్కొంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ ప్రాంతాల్లో శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఉంటుందని అంచనా వేసింది. తెలంగాణలోనూ పొడి వాతావరణమే కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే 3 రోజుల్లో కోస్తాంధ్రలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది

# జయవరంలో జనసేన సభ్యత్వ నమోదు



**టంగుటూరు ఫిబ్రవరి 28 లక్ష్యం న్యూస్:**
మండల పరిధిలో జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. జనసైనికులు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా నిర్వహిస్తున్నారు. సభ్యత్వ నమోదులో రెండవ రోజైన శనివారం టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు, బడుగు నాగార్జున, టంగుటూరి కృష్ణ, శ్రీరామ్, నాగరాజు, కృష్ణ, యలమంద పాల్గొన్నారు.

# ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి



**బొల్లారం ఫిబ్రవరి 28 (లక్ష్యం ప్రతినిధి)**
బొల్లారం డివిజన్ ఎస్సై దశరథ్ ఉద్యోగ విరమణ అభినందన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో అంకిత భావంతో సేవలను అందించాలని ఎస్సై దశరథ్ ని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేని వన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని చంద్రారెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దశరథ్ దంపతులను నాయకులతో కలిసి చంద్రారెడ్డి గారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీననాద్ , తాహిర్ , మాజీ వవార్డ్ సభ్యుడు భాస్కర్ కార్మిక నాయకులు లకన్ సింగ్ , నాగిరెడ్డి , సురేష్ , ఆటో యూనియన్ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణించినా..ఇద్దరి జీవితాల్లో వెలుగులు..!



దీపం తాను ఆరిపోతూ కూడా చుట్టూ ఉన్నవారికి వెలుగును పంచుతుంది. కోడూరు మండలం ఉల్లిపాలెం శివారు శ్రీరాంపురం గ్రామానికి చెందిన వేములపల్లి మాధురి (68) కూడా అంతే తాను చనిపోతూ మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించింది. శుక్రవారం ఊహించని రీతిలో మృత్యువు ఎదురైనా.. కుమారుడు వేములపల్లి రాజేష్ సహకారంతో నేత్రదానం చెయ్యడంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపింది.నాగాయలంక సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నేత్ర వైద్యులు సాయి మాధురి కార్నియాను సేకరించారు.సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో 263వ నేత్ర సేకరణ చేసినట్లు సంస్థ నిర్వాహకులు రఘుశేఖర్ తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

## ఏ.ఎం.జి పాఠశాలలో

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**చిలకలూరిపేట ఫిబ్రవరి – 28 (లక్ష్యం న్యూస్)**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎ. యం. జి పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎ. యం.జి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి ఆధ్వర్యంలో వినూత్నమైన ఆలోచనలతో విజ్ఞానంలో విహరించిన ఎ.యం.జీ విద్యార్థులు. జాతీయ సైన్స్ డే సందర్భంగా ఎ. యం. జి పాఠశాల యందు జరిగిన సైన్స్ ఎక్స్పోలో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంతో వినూత్నమైన ఇన్నోవేషన్ తో కూడిన ఎన్నో మోడల్స్, ప్రయోగాలు, ప్రాజెక్టులు, క్వాంటం కంప్యూటర్స్ డిఎన్ఏ మోడల్ సోలార్ సిటి,కార్బన్ ప్యూరిఫికేషన్ పిరియాడిక్ టేబుల్,ఎయిర్ పొల్యూషన్ హీమో డయాలసిస్, ఫొటో సింథసిస్, జ్ఞానేంద్రియాలు మొదలగు ఎన్నో ప్రాజెక్టులు ప్రదర్శించారు. దీనిలో భాగంగా ఏ ఎం జి విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వీక్షించి పిల్లలకి అభినందనలు తెలియజేశారు. ఏఎంజీ జూనియర్ కాలేజీ, ఏ ఎం జి డి ఐ టి సి,డాక్టర్ సత్య వేదం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు వీక్షించారు. దీనిలో భాగంగా ఏఎంజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. కృపాదనం సైన్స్ యొక్క ప్రాముఖ్యత వివరించి దీనిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఇంత బాగా జరగడానికి కారణం అయిన విద్యార్థులను,సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి గిరిజన విద్యార్థుల

## సైన్స్ స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించిన

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్

గురుకులాల్లో సైన్స్ సబ్జెక్టుకు ఒకే ఉపాధ్యాయులు ఉండటం చాలా బాధాకరం.

ప్రభుత్వం తక్షణమే గురుకులాల్లో సైన్స్ ఉపాధ్యాయులను నియమించాలి.

జిల్లాలోని గిరిజన గురుకులాల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు సైన్స్ అభ్యస సామాగ్రి అందజేస్తాం




**చిలకలూరిపేట ఫిబ్రవరి – 28 (లక్ష్యం న్యూస్)**

అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పదవ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికల కోసం ముఖ్యంగా సామాన్య శాస్త్రం కు సంబంధించిన నాచురల్ సైన్స్ (ఎన్.ఎస్), ఫిజికల్ సైన్స్ ( పి.ఎస్) స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలో ఉన్న నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చేత తయారు చేయించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 90 గిరిజన గురుకులాల్లో సైన్స్ సబ్జెక్టుకు సంబంధించి ఒకే ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు సైన్స్ బోధించడం కోసం ఎన్ ఎస్, పి ఎస్, ఉపాధ్యాయులు అవసరం ఉంది. రాష్ట్ర ఉన్న ఆయా పాఠశాలల్లో ఇద్దరూ చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారు. గిరిజన గురుకులాల్లో ఒకే ఉపాధ్యాయులు ఉండటం వలన బోధించడం చాలా కష్టతరం అవుతుంది. ప్రభుత్వం తక్షణమే గురుకులాల్లో ఉపాధ్యాయులు నిర్మించాలని నాయకులు కోరారు. విద్యార్థులకు సైన్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం కోసం గత 5రోజుల క్రింద రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం ఎం నాయక్ చేతుల మీదగా రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. దానిలో భాగంగా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరింపజేసి జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గురుకులాల్లో, వసతి గృహాల్లో చదువుతూన్న విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాడు గిరిజన శాఖ డిటిడబ్ల్యూ బి. గోవిందు నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్,యువజన సమాఖ్య నాయకులు బి.రాంబాబు నాయక్, తోపాటు బి.కోటి, అంజి నాయక్, గోపి నాయక్ పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో రెండో రోజు ఘనంగా ఇఫ్తార్ విందు



చిలకలూరిపేట ఫిబ్రవరి – 28 (లక్ష్యం న్యూస్)

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 29వ వార్డు పరిధిలో గల పురుషోత్తపట్నం ఉర్దూ పాఠశాల వద్ద శుక్రవారం రెండో రోజు ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విందుకు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

భక్తిశ్రద్ధలతో దువా కార్యక్రమం

రోజంతా ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం మైనార్టీ సోదరులు సాయంత్రం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. లోక కల్యాణం కోసం, పట్టణ ప్రజల సౌభాగ్యం కోసం వారు అల్లాహ్‌ను వేడుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ సోదరభావానికి, క్రమశిక్షణకు రంజాన్ మాసం ప్రతీక అని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో ఈ విందును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి, టీడీపీ నాయకులు వార్డు స్థాయి ముఖ్య నాయకులు,తదితరులు

## స్పైసెస్ బోర్డు మీటింగ్ లో పాల్గొన్న

## కొత్తూరి వెంకట సుబ్బారావు.



**గుంటూరు సిటీ -ఫిబ్రవరి :28(లక్ష్యం న్యూస్ )**

జాతీయ స్పైసెస్ బోర్డ్ హెడ్ ఆఫీస్ కొచ్చిన్ లో రెండు రోజులు బోర్డు మీటింగ్ జరిగింది. 20 నెలల తర్వాత జరిగిన ఈ బోర్డు మీటింగ్ లో గుంటూరు నుంచి భారతీయ జనతా పార్టీ బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరి వెంకట సుబ్బారావు స్పైసెస్ బోర్డు మెంబర్ గా పాల్గొన్నారు.మొదటి రోజు 39 సంవత్సరాలు దాటి 40 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంలో బోర్డు విశిష్టత ,ఆరంభ కార్యక్రమం ఇప్పుడు జరిగిన విశేషాలు మొదలగునవి వివరించడం జరిగింది. రెండవ రోజున వివిధ రకాలైన అంశాల మీద మిర్చి, పసుపు, మిరియాలు , స్పైసెస్ పార్కులు మొదలగు విషయాల గురించి, పంట యొక్క ఇతర దేశాలకు పంపిస్తున్నప్పుడు ఎదుర్కొని ఇబ్బందులు వాటిని తక్షణ పరిష్కారం, రాష్ట్రాలలో ఉన్న స్పైసెస్ పార్కుల యొక్క పరిస్థితి వాటి అభివృద్ధి అంశాలతోటి చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మిర్చి, పసుపు పంట ఉత్పత్తిలో నాణ్యత, భూమి సారవంతం ,దుగ్గిరాల పసుపు మార్కెట్ కు వస్తున్న పసుపు ధర లేకపోవడం,బోర్డు దృష్టికి తెచ్చారు.పసుపు సీడ్ ను మార్చాలనే విషయం లో రైతులకు అవగాహన కల్పించగలిగితే ఉత్పత్తి పెరుగుతుందిఅనిచెప్పారు.మంచి ధర వస్తుందన్న విషయం గురించి మాట్లాడి , పసుపు సీడ్ మార్చడం వల్ల కలిగే లాభాల గురించి వివరించి దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సబ్మిట్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ స్పైసెస్ బోర్డ్ చైర్ పర్సన్ ఎవ్ సంగీత విశ్వనాథన్ అధ్యక్షతన, కార్యక్రమ నిర్వహకురాలు స్పైసెస్ బోర్డు సెక్రటరీ ఎవ్ హేమలత ౠూా, కానూరు ఎంపీ శ్రీ సదానందం , మరియు కొత్తగా ఎన్నికైన స్పైసెస్ కోర్టు మెంబర్లు పాల్గొన్నాము.

# అందరికీ విద్య అదే ఆ(శా)యన ఆశయం...

**– ప్రతినెలా ప్రోత్సాహ బహుమతులు అభినందనీయం..**


**--ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ**

**మచిలీపట్నం ఫిబ్రవరి: 28 లక్ష్యం న్యూస్**

విద్య అనేది అందరికీ అందాలనే ఆశయం చాలా గొప్పదని మాజీ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు ఆశయం అదేనని ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు శనివారం లంకి శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ కార్యాలయంలో శాయన వీరభద్రయ్య – వీర రాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు10,000 బహుమతులు అందజేశారు .వీరిలో ఒకరు స్థానిక ఎస్వీ పబ్లిక్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న మోహిత్ రాఘవ కాగా మరో విద్యార్థిని లేడి యాంప్తిల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాల భద్ర రాజేశ్వరి అని తెలిపారు.వీరి ఇరువురికి ప్రోత్సాహక నగదు10,000 తో పాటు బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ద్వారా విద్యార్థులకు పుస్తకాలు ,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అందరికీ విద్య అందాలనే శాయన సుశీలరావు ఆశయం చాలా గొప్పదన్నారు. ఇందుకోసం ఆయన తన తల్లిదండ్రులు పేరుమీద సేవా సమితి ఏర్పాటు చేసి నాలుగైదేళ్లుగా ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందించడం హర్షణీయమన్నారు. చదువు కోసం ఆయన చేస్తున్న సేవను ఆదర్శంగా గుర్తించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను అమలు చేస్తూ ప్రతిభ గల పేద విద్యార్థులకు సాయం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు మాట్లాడుతూ చదువు మనిషి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ఆ వెలుగు కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. అందరూ విద్యావంతుల కావాలనే తన తండ్రి ఆశయ సాధన కోసం




తాను ప్రతినెలా ఈ ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. సమాజ వికాసానికి చదువు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఆ చదువు ఎవరికి అందని ద్రాక్ష కాకూడదన్నారు. ఆ తలంపుతోనే ప్రతిభగల విద్యార్థులను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ వర్కర్లకు గుడ్ న్యూస్!


అమరావతి :

ఏపీలో అంగన్వాడీలకు వేసవి సెలవులను 15 రోజుల నుంచి 30 రోజులకు పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. జీతాల పెంపు కోసం ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించాలని, ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీల నిరంతర కృషి వల్లే 'పోషణ్ అభియాన్'లో ఏపీ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని మంత్రి వారిని కొనియాడారు.

## అక్షరాంధ్రతో నిరక్షరాస్యులకు ఉచిత పరీక్షలు:

## ఎంపీడీఓ గంట. శ్రీనివాస్ రెడ్డి

**కారంపూడి ఫిబ్రవరి 28 (లక్ష్యం న్యూస్)**



కారంపూడి మండలం వేపకంపల్లి గ్రామంలో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులకు శనివారం ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ బుల్లినేడి కనకదుర్గ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్షరాలు నేర్పించి వారి అవగాహనను పరీక్షించారు. పాల్గొన్న వారికి పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. మార్చి 15న తుది పరీక్షలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాటా.నాగేశ్వరావు, ఉన్నతాధికారులు జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.